

నున్నా భారతి

**ఆ**దొక అందమయిన గులాబీరంగు బంగళా

ఆ బంగళా ముందున్న ఆవరణంతా, రకరకాల పూల చెట్లతో నిండి ఉంది ఆ చెట్ల మధ్య అమర్చిన చిన్న, చిన్న బల్బులు నక్షత్రాల్లా మెరుస్తున్నాయి పూల మీదనుంచి తేలి వస్తున్న చల్లని గాలి మనస్సును ఆహ్లాదపరుస్తూంది. వెలుగుతున్న ట్యూబ్ లైట్ల కాంతిలో, ఆ బంగళా ఇంద్ర భవనంలా కనిపిస్తూంది చూసేవారికి.

సిటీలో పేరు పొందిన బిజినెస్ మ్యాగ్నెట్ వినోద్, తన పుట్టిన రోజు సందర్భంగా, ఆరోజు తన ఫ్రెండ్స్ అందరికీ పార్టీ ఇస్తున్నాడు.

ఆహ్వానితుల కోసం, ఆరుబయట చెట్లమధ్య కుర్చీలు వేసారు

హడావుడిగా తిరుగుతూ, అటువైపు వచ్చిన వినోద్, భార్య మోహినిని చూసి "నువ్వింకా తయారవ్వలేదేం? నా ఫ్రెండ్స్ వచ్చే టయమయింది, త్వరగా తయారవు " అన్నాడు.

"మీ ఫ్రెండ్స్‌ను ఆహ్వానించటానికి, నేను తయారయ్యే ఉన్నాను." నవ్వుతూ అంది మోహిని.

"ఏమిటే, ఈ వెంకటగిరి మామూలు చీర కట్టుకుని గుర్రం తోకలా వేళ్ళాడుతున్న ఈ జడతో, వాళ్ళ ముందుకు వస్తావా ?"

"ఏం ? ఎందుకలా ఆశ్చర్యపోతారు ? మీ హడావుడి చూస్తుంటే, పార్టీకి వచ్చేది మనలాంటి మనుష్యులు గాక, దేవలోకం నుంచి దేవతలు దిగి వస్తున్నట్టుగా ఉంది." హాస్యంగా నవ్వుతూ అంది మోహిని.

"మోహినీ ! త్వరగా వెళ్ళి, నేను బెంగుళూరు నుంచి తెచ్చిన, గులాబీరంగు జార్జెట్ చీర కట్టుకుని, ముడి చుట్టుకుని రా. త్వరగా వెళ్ళు."

భర్త మాటలకు, పెద్దగా నవ్వింది మోహిని.

"ఎందుకలా నవ్వుతావు ?"

"లేకపోతే ఏమిటండీ ? ఇంకా నయం జుట్టంతా కత్తిరించుకుని, చీర మార్చి గౌను వేసుకుని రమ్మనలేదు "

"ఏం గౌను వేసుకుంటే తప్పా ?"

"అబ్బే, తప్పేం లేదండీ ! చూడండి, మనం ఉంటున్నది అమెరికాలో కాదు, ఇండియాలో "

"మోహినీ ! ఇప్పుడు నీతో వాదనకు దిగే తీరిక లేదు నాకు వాళ్ళు వచ్చే టయమయింది వెళ్ళి త్వరగా తయారవు."

"ప్లీజ్ ! నేను వాళ్ళ మధ్యకు రాలేనండీ నేను లోపల ఉంటాను రంగయ్యా, రాము, పనిమనిషి వీళ్ళంతా మీ ఫ్రెండ్స్‌కు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చూస్తారు "

"ఎందుకు మోహినీ, ప్రతిసారీ నన్నిలా విసిగిస్తావు ? ఎన్నిసార్లు చెప్పినా, నీ ధోరణి మార్చుకోవు నీకు తెలియకపోయినా, నలుగురినీ చూసయినా నేర్చుకోవాలి "

"ఈ ఒక్క విషయంలో, నన్ను బలవంతం చెయ్యకండి "

"మోహినీ ! మనింటికి, నా ఫ్రెండ్స్‌ను పార్టీకి పిలిచి నువ్వు బయటకు రాకుండా, లోపల కూర్చుంటే వాళ్ళేమనుకుంటారు ? నన్ను గురించి ఎంత తేలికగా అనుకుంటారో తెలుసా ? నేను నాగరికత తెలియనివాణ్ణని అనీ, భార్య నలుగురి మధ్యకూ రావటం సహించలేని సంస్కార హీనుణ్ణి అని అనుకుంటారు వాళ్ళంతా అలా అనుకుంటుంటే, నాకెంత బాధగా ఉంటుంది ?"

"ఏమండీ ! నాకు తెలియక అడుగుతున్నాను భార్య, పరాయి మగాళ్ళ కెదురుగా కూర్చుని, భర్తతో బాటు, భార్యకూడా విస్కీ బాటిల్స్ ఖాళీ చెయ్యటం మీ దృష్టిలో పరువుగల వాళ్ళు చేసే పనా ? మన నాగరికతనూ, మన సాంప్రదాయాలను మరిచిపోయి, నాగరికత అన్న ముసుగు తగిలించుకుని, ఆ మేలిముసుగు చాటున, ఆడా మగా తేడా తెలియకుండా విచ్చలవిడిగా ప్రవర్తించట మేనా సంస్కారం ? ఏమండీ ! మన పనిమనిషి తన కొడుక్కు ప్రాణం మీదకు వచ్చిందని, మీ కాళ్ళా, వేళ్ళా పడి కన్నీటితో ప్రాధేయ పడినా, రెండు వందలు పనిమనిషికి ఇవ్వటానికి వెనకాడిన మీరు, ఒక్కరోజు మీ ఫ్రెండ్స్‌కు పార్టీ ఇవ్వటం కోసం, రెండు వేలు ఖర్చు పెట్టటం మానవత్వమా ?"

"రోజంతా, తన రెక్కల్లోని శక్తినంతా మనకోసమే ధారపోస్తున్న పనిమనిషికి, రెండు వందలు ఇచ్చినట్టయితే, దాని ఒక్కగానొక్క కొడుకు చచ్చిపోయేవాడు కాదు. మందులు ఇప్పించుకోవటానికి, డబ్బులేక తన కొడుకును చేతులారా చంపుకుంది అభాగ్యురాలు." వేదనగా అంది మోహిని

"మంగమ్మ కొడుకు చచ్చిపోయాడా ? పోనీలే, మన దేశంలో జనాభాకేం తక్కువలేదు. పోయేవాళ్ళు పోతూవుంటే, పుట్టేవాళ్ళు పుడుతూ వుంటారు వాడు పోయినందువల్ల వచ్చిన నష్టం ఏంలేదు. ఉన్నా, మంగమ్మ వాడిని చదివించి ప్రయోజకుణ్ణి చేయలేదుకదా ? వాడు కూలీ చేసుకునో, ముష్టి ఎత్తుకునో బ్రతకాలి. ఇలాంటి చెత్త విషయాలన్నీ పట్టించుకుని మనస్సు పాడు చేసుకోకు వెళ్ళి త్వరగా తయారయి రా "

"మీ ఫ్రెండ్స్ మధ్యకు రావాలంటే, నాకు సిగ్గుగా ఉంటుంది నేను రాలేను."

"ఛీ, రాను, రాను నువ్వు మరీ చిన్నపిల్లలా ప్రవర్తిస్తున్నావు నీకంటే పశువు నయం ఒక్క దెబ్బతోనయినా చెప్పింది అర్థం చేసుకుంటుంది నువ్వు అంతకంటే కూడా హీనం నీ సంగతి తెలిసీ, నీకు నచ్చజెప్పాలని ప్రయత్నించటం నా తెలివితక్కువ. మన అలవాట్లుకూడా, మన స్టేటస్‌కు తగినట్టుగా ఉండాలి " అంటూ కోపంగా అవతలకు వెళ్ళాడు వినోద్

ఊహించని ఆ సంఘటనకు, కొయ్యబారిపోయినట్టుగా అలాగే నిల్చుండిపోయింది మోహిని

* * *

రాజా, మోహినీ వాళ్ళింట్లో నౌఖరు. అయిదు సంవత్సరాలుగా ఆ ఇంట్లో పనిచేస్తున్న రాజా, మోహినిని యజమానురాలులాగా కాకుండా, సొంత అక్కలా చూస్తాడు. మోహిని కూడా రాజును ఎంతో అభిమానంగా చూస్తుంది

రాజకున్నది ఒకే ఒక చెడు అలవాటు మోహిని వాళ్ళ తోటమాలి రంగన్న, రాజాకు తాత అవుతాడు రాజా ఇంటి పనులూ, బజారు పనులూ చూస్తాడు. రంగన్న తోటపని చూస్తూ, తాతా, మనవడూ ఇద్దరూ కలిసి, ఆ బంగళా వెనక వైపున ఉన్న, చిన్న రేకుల గదిలో ఉంటారు. రాజా పుట్టగానే తల్లిని, అయిదేళ్ళ వయస్సులో

ఆంధ్రదేశి పొగొట్టుకుని తాత నీడకు చేరుకున్నాడు. మోహిని ఆ ఇంటి కోడలిగా రాకముందునుంచీ, రంగన్న, రాజు ఆ ఇంట్లో పనిచేస్తున్నారు.

ఏ ఆత్మీయతకూ నోచుకోని రాజు, తనమీద అభిమానం చూపిస్తూ, ఆకలి తెల్సుకుని తన కడుపునిండా అన్నం పెట్టే మోహిని అంటే అంతులేని గౌరవం అభిమానం. రంగన్నకు ఎంతో కాలంనుంచి నాటుసారా తాగే అలవాటుంది.

వాళ్ళ తాతకు తెలియకుండా, అప్పుడప్పుడూ ఆనాటు సారా రుచి చూస్తుంటాడు రాజు. ఈ విషయం మోహినికి తెలిసి ఒకటి రెండు సార్లు మందలించింది కూడా.

*       *       *

ఆహ్వానితులు అంతా వచ్చారు. పార్టీ మొదలయింది. అప్పటి వరకూ, భర్త బలవంతం మీద వాళ్ళ ఎదురుగా కూర్చున్న మోహిని, పార్టీ మొదలవ్వగానే, ఆ వాసనకు కడుపులో తిప్పి వాంతి వచ్చినంత పని అవ్వటంతో, అక్కడ కూర్చోలేక లోపలకు వచ్చింది.

పార్టీ మొదలయి, దాదాపు గంట కావస్తోంది. తాగుతూ, తింటూ ఉన్నారు అంతా. హాలులో కూర్చున్న మోహిని దగ్గరకు వచ్చాడు రాజు.

"అమ్మగారూ ! మీరు ఒకసారి వరండాలోకి రండి."

"ఎందుకు రాజూ ?'

"చెబుతానుగా ముందు రండి."

రాజు వెంట, మోహిని కూడా వరండాలోకి వచ్చింది.

"అమ్మగారూ ! అటు, అయ్యగారి వైపు చూడండి. అయ్యగారి ప్రక్కన కూర్చున్న ఆమె, మన అయ్యగారి బుజాల మీద చేతులు వేసి మాట్లాడుతుందేమిటి ? ఆమె తాగుతున్న ఎంగిలి విస్కీ గ్లాసు, అప్పుడప్పుడు అయ్యగారి నోటికి అందిస్తుంటే, ఆమె ఎంగిలి విస్కీ అయ్యగారు తాగుతున్నారు. ఆమెకు తెలియక పోయినా, అయ్యగారు ఏమిటి అలా చేస్తున్నారు ?"

రాజు మాటలకు, భర్త కూర్చున్న వైపు చూసింది మోహిని. విస్కీ మత్తులో మునిగి ఉన్నాడు వినోద్. అతని పక్కన కూర్చున్నామె, ఇంచుమించుగా వినోద్ బుజాలపై వరిగి కూర్చుంది. వినోద్, ఒక చేయి ఆమె బుజంమీద వేసి, మరోచేత్తో ఆమెకు విస్కీ గ్లాసు అందిస్తున్నాడు. ఆ దృశ్యం చూడగానే, మోహిని గుండెల్లో అగ్ని జ్వాలలు రేగాయి.

"అమ్మగారూ, ఆ కూర్చున్నామెకు మొగుడు లేడా ? అలా ప్రవర్తించుతోంది ?"

"ఉండే ఉంటాడు. ఆ మొగుడు కూడా, ఇలాంటి మరో పార్టీలో, మరో అమ్మాయికి విస్కీ గ్లాసు అందిస్తూ ఉంటాడు. వాళ్ళంతా హైసొసయిటీ వాళ్ళు. వాళ్ళు ఎలా ప్రవర్తించినా ఎవరూ తప్పు పట్టరు. ఇలాంటి పనులు చేయటమే ఇప్పటి మన నాగరికత." అంటూ ఆ దృశ్యాన్ని పదే పదే చూడలేక, లేచి హాలులోకి వచ్చింది.

"బాధపడకండి అమ్మగారూ."

"ఇలాంటి దృశ్యాలు చూడటం నాకలవాటయి పోయిందిగానీ, నువ్వేమిటి ఇలా వచ్చావు ? అక్కడ పనులు ఎవరు చూస్తారు. వెళ్ళు. అక్కడ ఏం కావాలో చూడు."

"ఒక పొరపాటు పని చేసాను అమ్మగారూ. ఎప్పుడయినా, మా తాతతాగే నాటుసారా రుచిచూసే వాడిని. అలాంటిది, ఈరోజు అయ్యగారు ఫ్రండ్స్ కోసం ప్రత్యేకమయిన బాటిల్స్ తెప్పించేసరికి, దాని రుచి ఎలా ఉంటదో చూడాలని బుద్ధిపుట్టి, వాళ్ళు తాగి వదిలేసిన, సీసాల్లోని విస్కీనంతా గ్లాసులోకి వంచుకుని తాగాను. కళ్ళు తిరుగుతున్నాయి. అక్కడ ఉంటే, కింద పడిపోతానేమో అని భయం వేసి ఇలా వచ్చాను. ఈ పని నేను కావాలని చెయ్యలేదు అమ్మగారూ. దీని రుచి ఎలా ఉంటదో చూడాలని, ఈ పాడుపని చేసాను."

"ఎంతపని చేసావు రాజూ. ఇది నీ తప్పు కాదురా. నీ ఎదురుగా తాగటం మీ తాత తప్పు. చిన్నపిల్లలు కదా అని, పెద్దవాళ్ళు పిల్లల్ని గురించి పట్టించుకోకుండా వాళ్ళ ఇష్టమొచ్చినట్టు వాళ్ళు చేస్తారు. వాళ్ళను అనుకరించి పిల్లలు పాడయి పోతుంటారు."




గవర్నమెంట్ సోప్ ఫ్యాక్టరీ. బెంగుళూరు వారి విశిష్ట ఉత్పత్తి. మార్కెట్ చేయువారు మైసూర్ సేల్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్. బెంగుళూరు.   MCA-MSS-61-Tel

## - ధర్మపథం -

# మోక్షసాధనములు

కొందరు ముక్తిని సాధించడంకోసం జపాలు చేస్తారు తపస్సులు చేస్తారు స్తోత్రాలు పఠిస్తారు పూజలాచరిస్తారు అయితే — ఇవేవీ మోక్షాన్ని ప్రసాదించలేవు మోక్షాన్ని సాధించడానికి ఇవి ఉపయోగించవు

అయితే — మోక్షం పొందాలంటే ఏవికావాలి? అనే ప్రశ్న కలుగుతుంది దానికిగూర్చి శ్రీ శంకర భగవత్పాదులే క్లుప్తంగా ఒక శ్లోకంలో ఇలా ఉపదేశించారు -

> "మోక్షస్య హేతుః పరమో నిగద్యతే
> వైరాగ్య మత్యంత మనిత్య వస్తుషు,
> తతః శమశ్చాపి దమ స్తితిక్షా
> న్యాసః ప్రసక్తాఖిల కర్మణాం దృఢమ్"

అనిత్యాలైన లౌకిక వస్తువు లన్నింటి యందును వైరాగ్యం కలిగి ఉండుట మోక్షానికి ప్రధానమైన హేతువు తర్వాత కావలసినవి మనోనిగ్రహము (శమము), ఇంద్రియ నిగ్రహము (దమము) న్నూ, సహన (ఓరిమి) యు, కామ్య కర్మముల నన్నింటిని విడచుటయును కావలెను ఈ అయిదు సాధనములూ అవసరమే అయినా, అన్నింటిలోనూ ముఖ్యమైనది వైరాగ్యం. అది లేనప్పుడు తక్కినవి అలవడడం సాధ్యంకాదు

అనిత్యాలైన లౌకిక పదార్థాలనన్నింటినీ నిత్యాలని భ్రాంతిపడుతూ ఉన్నంతకాలం, వాటిపైని అమితమైన ఆసక్తి ఉంటుంది కాని వైరాగ్యం ఉండదు లౌకికాలపయి విరక్తి కలిగితేనే కాని ముక్తిని గురించిన ఆలోచనగాని, ఆసక్తికాని ఉండవు.

పయి వైరాగ్యంతోపాటు మనోనిగ్రహం, ఇంద్రియ నిగ్రహం కూడా కావాలి మనస్సును, ఇంద్రియాలను నిగ్రహించకపోతే, అవి తిరిగి అనిత్యాలపైకి ప్రసరించి, వైరాగ్యం దెబ్బ తింటుంది శమ దమములతోపాటు సహనశక్తి కూడా ఉండాలి ఏవైనా శ్రమలుగాని, కష్టాలుగాని కలిగినప్పుడు క్రుంగిపోకుండా వాటిని సహించగలిగి ఉండాలి అవి తనకు కలగలేదనియే భావించి ఉండాలి ఆ విధంగానే కామ్యకర్మలను విడిచిపెట్టాలి అంటే — ఏదయినా కోరికను మనస్సులో పెట్టుకొని, అది నెరవేరడానికి తగిన కర్మలను చేయడం కూడదు కోరికతో కూడిన కర్మలే కామ్య కర్మలు కోరికలు లేకుండా చేసే కర్మలను ఆచరించుటలో నిషేధం లేదు వాటిని ఆచరించ వలసినదే! ఈ విషయాన్నే శ్రీకృష్ణ భగవానుడు "కర్మణ్యేవాధికారస్తే" అని "మా కర్మ ఫలహేతుర్భూః" అనిన్నీ తెలియజేశాడు

మోక్షం కోరేవారికి పైన చెప్పిన సాధనా లయిదూ ఎంతో అవసరమని గ్రహించాలి

- బులుసు వేంకటరమణయ్య

## గురివింద

"అయ్యగార్కి, ఏం కావాల్సివచ్చినా నిన్నే పిలుస్తారు కదా? ఇప్పుడు ఎలా? అక్కడ కావాల్సినవి ఎవరు అందిస్తారు? రాజా, ఈ సమయంలో నువ్విలాంటి పని చేసావని తెలిస్తే, అయ్యగారు నిన్ను బ్రతకనిస్తారా? వెళ్ళి, అయ్యగార్కి కనుపించకుండా ఎక్కడో పడుకో, నేనేదో చెబుతాను"

"అమ్మగారూ, అయ్యగార్కి తెలిస్తే నిజంగా నన్ను బతకనియ్యరు ఇప్పుడెలా?"

"రాజా! ఎందుకురా, నువ్వుకూడా ఆ పాడు అలవాటు చేసుకున్నావు?"

"ఈ ఒక్కసారికి, నన్ను క్షమించండి ఇంకెప్పుడూ, ఈ పాడు పని చెయ్యను"

"నువ్వు, తాగిన ప్రతిసారీ ఇలాగే చెబుతున్నావు"

"లేదమ్మగారూ ప్రమాణంచేసి చెబుతున్నాను ఇంకెప్పుడూ ఈ పని చెయ్యను నా మాట నమ్మండి. నాకు మిమ్మల్ని మించిన దైవం లేదు మీమీద ప్రమాణంచేసి చెబుతున్నాను ఇక తాగను ఈ ఒక్కసారికి నేను తాగానని అయ్యగార్కి తెలియనియ్యకండి" మోహిని చేతులు పట్టుకుని, కన్నీటితో ప్రాధేయపడుతూ అన్నాడు రాజా

విస్కీ గ్లాసుల్లో కలపటానికి, ఐస్‌ముక్కలు కావాల్సి రాజును ఎన్నిసార్లు పిలిచినా పలకకపోవటంతో, వాటిని తెమ్మని చెప్పటానికి, రాజా కోసం తనే లేచివచ్చాడు వినోద్ అదే సమయంలో మోహిని చేతులు పట్టుకుని ప్రాధేయపడుతున్నాడు రాజా ఆ దృశ్యం చూడగానే వివేకాన్ని కోల్పోయాడు వినోద్.

"రాస్కెల్, అమ్మగారి చెయ్యి పట్టుకోవటానికి నీకెంత ధైర్యంరా?" అంటూ, రాజును ఇష్టంవచ్చినట్టు కొట్టాడు వినోద్

"బాబుగారూ! అమ్మగారు నాకు తల్లిలాంటివారు. నేను తాగాను ఆ సంగతి మీకు తెలిస్తే నన్ను బ్రతకనియ్యరు అందుకే, మీకు తెలియనివ్వద్దని, అమ్మగారి చేతులు పట్టుకుని బతిమాలుతున్నాను అంతే బాబుగారూ" ఏడుస్తూ చెప్పాడు రాజా.

అయినా వినిపించుకోకుండా, కొట్టాడు వినోద్ తాగిన మైకం, వినోద్ కొట్టిన దెబ్బలూ, రాజును స్పృహకోల్పోయేలా చేసాయి.

"మోహినీ! మన అంతస్థు ఏమిటి? వాడి అంతస్థు ఏమిటి? వాడు తాగటం, ఆ తాగుబోతు వెధవ నీచేతులు పట్టుకుని ప్రాధేయపడటమా? అయినా పనివాడికి అంత చనువివ్వటం ఏమిటి?" కోపంగా అరిచాడు వినోద్

"ఏమండీ! ఈ ఇంట్లో, వాడు నా తమ్ముడిలా ఉంటున్నాడు అందుకే, ఆ చనువుతోనే నా చేతులు పట్టుకున్నాడు"

"నోర్మూయ్యి"

"నేనేదో చేయరాని నేరం చేసినట్టుగా ఎందుకలా అరుస్తారు? తాగటం వాడు చేసిన నేరమే మరి మీరు చేస్తున్న దేమిటి? మీరూ తాగుతున్నారుగా? మీరు తాగుబోతులు కాదా? తమ్ముడిలాంటి వాడు, నా చెయ్యి పట్టుకుంటేనే, మీకంత బాధ అనిపించింది కదా పార్టీ పేరుతో తప్పతాగి, పరాయి ఆడదాన్ని భుజంమీద పడుకో పెట్టుకుని, ఆవిడకు విస్కీ తాగించటం తప్పుకాదా? ఆడా, మగా తేడా లేకుండా తాగుతూ, తూలుతూ ఎవరు ఎవరికి పెళ్ళామో, ఎవరు ఎవరికి మొగుడో తెలియకుండా ప్రవర్తించే మీకు తమ్ముడిలాంటి రాజా నా చెయ్యి పట్టుకుంటే అంత తప్పుగా కనుపించిందా?"

"వాడు ఏం నేరం చేసాడని, వాడిని అన్ని దెబ్బలు కొట్టారు? ఒకర్ని విమర్శించేముందు, ఎవరికివాళ్ళు ఆత్మవిమర్శ చేసుకోవాలి"

"మోహినీ! చేసిన సిగ్గుమాలిన పని చాలక, పనివాడిని వెనకేసుకొచ్చి మాట్లాడుతున్నావా?"

"మీలా, సిగ్గుమాలిన పనులు నేనేం చేయటం లేదు"

"ఇది సిగ్గుమాలిన పనికాదా? ఒక పనివాడు, ని చేయి పట్టుకోవటమా?"

"మీరు, నా కళ్ళెదుటే మరో ఆడదాన్ని భుజంమీద పడుకోబెట్టుకుంటే, తప్పులేదుగానీ తమ్ముడిలాంటివాడు నా చేయి పట్టుకుంటే తప్పుగా కనుపిస్తోందా మీకు?"

"నోర్మూయ్యి వాడు నీ చెయ్యి పట్టుకున్న దృశ్యమే నా కళ్ళలో కనుపిస్తుంటే, నిన్ను గొంతు నులిమి చంపాలన్నంత ఆవేశం వస్తోంది." అంటూ, ఆపుకోలేని కోపంతో మోహిని చెంప ఛెళ్ళుమనిపించాడు

ఊహించని ఆ సంఘటనకు, అవాక్కయినట్టుగా అలాగే నిల్చుండిపోయింది మోహిని భార్య ముఖంలోకి చూడలేక తలవంచుకుని అవతలకు వెళ్ళాడు వినోద్

మోహినికి, భర్త కొట్టిన చెంపదెబ్బకంటే, గురివిందలాంటి అతని ప్రవర్తనే, ఎంతో బాధనిపించింది.


మంచి
* కవిత్వాం
* విమర్శ
* కథలు
చదవాలంటే
భారతి.